క్లుప్తంగా

సైన్స్ కిట్ ఆవిష్కరణ



కమ్మర్‌పల్లి: మండలంలోని కోనాపూర్ జెడ్పీ హెచ్ఎస్‌లో బుధవారం అగస్త్య ఇంటర్నేషనల్ ఫౌండేషన్ అందజేసిన సైన్స్ కిట్‌ను హెచ్ఎం చౌడారపు రాంప్రసాద్ ఆవిష్కరించారు. అగస్త్య ఇంటర్నేషనల్ ఫౌండేషన్ కుప్పంలో శిక్షణ పొందిన ఉపాధ్యాయుడు ఈగ రామకృష్ణ ను పాఠశాల ఉపాధ్యాయులు సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, శిక్షణలో నేర్చుకున్న అంశాలను విద్యార్థులకు బోధించడంతో తక్కువ సమయంలో ఎక్కువ జ్ఞానం పొందుతారన్నారు. 6–10 తరగతుల జీవ, భౌతిక, రసాయన శాస్త్రాల్లో 100 ప్రయోగాలను ఈ కిట్ ద్వారా బోధించవచ్చన్నారు. మానవ అస్థిపంజరం, పుర్రె నమూనా, లేజర్ లైట్, ఆహారపు గొలుసు , వివిధ రకాల జంతువుల చిత్రాలు, బ్యాటరీ, కాంతి అనువర్తనాలు మొదలైన 80 పరికరాలు కిట్‌లో ఉన్నాయన్నారు.

ఎస్సారెస్పీని సందర్శించిన షబ్బీర్ అలీ



బాల్కొండ: శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్‌ను బుధవారం ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ సందర్శించారు. ప్రాజెక్ట్‌లోకి ఇన్‌ఫ్లో, ఔట్ ఫ్లో వివరాలను ప్రాజెక్ట్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రాజెక్ట్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనంతరం జలవిద్యుదుత్పత్తి కేంద్రాన్ని పరిశీలించారు. విద్యుదుత్పత్తి నాలుగో టర్బయిన్ తాను విద్యుత్ శాఖ మంత్రిగా ఉన్నప్పుడు ప్రారంభించినట్లు గుర్తు చేశారు. అనంతరం ప్రాజెక్ట్ అతిథిగృహంలో కాంగ్రెస్ నాయకులతో సమావేశంలో మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించేలా కృషి చేయాలన్నారు. పార్టీ బాల్కొండ, ముప్కాల్, మెండోరా మండలాల అధ్యక్షులు వెంకటేశ్‌గౌడ్, మగ్గిడి ముత్యం రెడ్డి, కొత్తింటి ముత్యంరెడ్డి, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

స్థానిక ఎన్నికల్లో సత్తా చాటాలి



మాక్లూర్: త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలని డీసీసీ ప్రధాన కార్యదర్శి దేగ పోశెట్టి కార్యకర్తలకు సూచించారు. బుధవారం మండలంలోని కల్లెడి గ్రామంలో గల ఓ ఫంక్షన్ హాల్‌లో జరిగిన కాంగ్రెస్‌పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. నాయకులు నీలగిరి శ్రీనివాస్, మహేష్, రమేష్, యోహాన్, శివ, హబీబ్, కృష్ణ, రవి, అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల పరిశీలన

రుద్రూర్: కోటగిరి మండల కేంద్రంతో పాటు ఎత్తొండ గ్రామంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్లను హౌసింగ్ పీడీ పవన్‌కుమార్, డిప్యూటీ ఈఈ గంగాధర్ అధికారులు పరిశీలించారు.మండల కేంద్రంలో గతంలో నిర్మించిన డబుల్ బెడ్ రూం ఇళ్ల కోసం అర్హులైన లబ్ధిదారుల జాబితా తయారు చేయాలని సూచించారు. ఎత్తొండలో నూతన టెక్నాలజీతో నిర్మిస్తున్న ఇళ్లను పరిశీలించారు.ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ మనోహర్, జీపీ సిబ్బంది ఉన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమిపూజ

నందిపేట్(ఆర్మూర్): మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు భూమిపూజ నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షుడు మంద మహిపాల్ మాట్లాడారు. నాయకులు దమ్మాయి శ్రీను. జమీల్, ప్రభుదాస్, నిఖిల్, తదితరులున్నారు.

ఘనంగా ఫ్రెషర్స్ డే



మాక్లూర్: మండలంలోని దాస్‌నగర్ వద్దగల తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళ డిగ్రీ కాలేజీలో విద్యార్థులు బుధవారం ఘనంగా ఫ్రెషర్స్ డే నిర్వహించారు. మొదటి సంవత్సరం విద్యార్థులకు ఆహ్వానం పలికారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ లావణ్య మాట్లాడారు.

ఎస్టీయూ అధ్యక్షుడి ఎన్నిక

బోధన్: ఎస్టీయూ (స్టేట్ టీచర్స్ యూనియన్) బోధన్ శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా నెమలి సంజీకుమార్(ఎస్ఏ, రాకాసీపేట జీహెచ్ఎస్), ఎండీ సలీం(ఎస్జీటీ జీపీఎస్ గాంధీనగర్) నూతనంగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బుధవారం పట్టణంలో యూనియన్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్.ధర్మేందర్, శ్రీకాంత్ సమక్షంలో ఎన్నికలు జరిగాయని నాయకులు తెలిపారు.



బోధన్ సబ్ కలెక్టర్ కార్యాలయంలో.. సబ్ కలెక్టర్ వికాస్ మహతో



ఆర్మూర్ మున్సిపల్ కార్యాలయంలో.. కమిషనర్ రాజు



బోధన్ మున్సిపల్ కార్యాలయంలో.. కమిషనర్ జాదవ్ కృష్ణ

ఘనంగా ప్రజాపాలన దినోత్సవం



మాక్లూర్ ఎంపీడీవో కార్యాలయంలో.. ఎంపీడీవో బ్రహ్మానందం



ఆర్మూర్‌లో జాతీయ జెండాకు వందనం చేస్తున్న సబ్ కలెక్టర్ అభిజ్ఞాన్ మాల్వియా

సాక్షి, నెట్‌వర్క్ : ఆర్మూర్, బాల్కొండ, బాన్సువాడ, బోధన్ నియోజకవర్గాల్లో బుధవారం ప్రజాపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు, పాఠశాలల్లో హెచ్ఎంలు, సొసైటీల వద్ద చైర్మన్లు జాతీయ జెండాను ఆవిష్కరించారు. అలాగే జాతీయ నాయకుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.



డొంకేశ్వర్‌లో ఎంపీడీవో కార్యాలయంపై.. ఎంపీడీవో బుక్య లింగం



ఎడపల్లి తహసీల్దార్ ఆఫీస్ ఎదుట.. తహసీల్దార్ దత్తాద్రి



నందిపేట ఎంపీడీవో కార్యాలయంలో.. ఎంపీడీవో శ్రీనివాసరావు



నవీపేట తహసీల్ కార్యాలయం ఎదుట.. తహసీల్దార్ వెంకటరమణ



మెండోరా ఎంపీడీవో కార్యాలయంలో.. ఎంపీడీవో లక్ష్మణ్



సాలూర తహసీల్దార్ ఆఫీస్ ఎదుట.. తహసీల్దార్ శశిభూషణ్



రెంజల్ తహసీల్ కార్యాలయం ఎదుట.. తహసీల్దార్ శ్రావణ్‌కుమార్



ఆలూర్ ఎంపీడీవో కార్యాలయంలో.. ఎంపీడీవో గంగాధర్

యాత్రాదానం వాల్‌పోస్టర్ల ఆవిష్కరణ



ఆర్మూర్‌టౌన్: విద్యార్థుల విజ్ఞాన విహారయాత్రలకు, నిరుపేదలకు, వృద్ధులకు, యాత్రా దానం ద్వారా సహాయం అందించడానికి స్వచ్ఛంద, కార్పొరేట్ సంస్థలు, ఎన్ఆర్ఐలు భాగస్వాములు కావాలని సబ్ కలెక్టర్ అభిజ్ఞాన్ మాల్వియా అన్నారు. ఆర్మూర్ సబ్ కార్యాలయంలో బుధవారం ఆర్మూర్ డిపో ఆధ్వర్యంలో ఆర్మూర్ సబ్ కలెక్టర్ యాత్రా దానం పోస్టర్లను ఆవిష్కరించారు.డిపో మేనేజర్ రవికుమార్, ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.

బీఎల్‌వోలకు శిక్షణ ఏర్పాటు చేయాలి



బోధన్: ఓటర్ల ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) ప్రక్రియ విధానాలపై బీఎల్‌వోలకు శిక్షణ ఏర్పాటు చేయాలని బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో తహసీల్దార్లను ఆదేశించారు. బుధవారం పట్టణ కేంద్రంలోని తన చాంబర్‌లో నియోజకవర్గం పరిధిలోని బోధన్, సాలూర, రెంజల్, ఎడపల్లి,నవీపేట మండలాల తహసీల్దార్ తో నిర్వహించిన సమావేశంలో సబ్ కలెక్టర్ మాట్లాడారు. ఓటర్ల డేటా మ్యాపింగ్‌కు సంబంధించిన విధానాలపై గైడెన్స్ ఇవ్వాలని పేర్కొన్నారు.

బీజేపీ ఆధ్వర్యంలో విమోచన దినోత్సవం



ఆర్మూర్‌లోని శివాజీ చౌక్ వద్ద జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న బీజేపీ నాయకులు



పొతంగల్‌లో..

సాక్షి, నెట్‌వర్క్ : ఆర్మూర్, బాల్కొండ, బోధన్, బాన్సువాడ నియోజకవర్గాల్లో బుధవారం బీజేపీ ఆధ్వర్యంలో నాయకులు తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా నాయకులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. బీజేపీ నాయకులు మాట్లాడుతూ హైదరాబాద్ సంస్థానానికి సర్దార్ వల్లభాయ్ పటేల్ జరిపిన పోలీసు చర్యతో స్వాతంత్ర్యం వచ్చిందని వెల్లడించారు.



మోర్తాడ్‌లో..



బోధన్‌లో ..

సంక్షిప్తం

గౌడ సంఘం నాయకుల నిరసన

వర్ని : మండలంలోని గోవూర్ గ్రామంలో గౌడ సంఘం నాయకులు ఎల్లమ్మ ఆలయం వద్ద బుధవారం నిరసన వ్యక్తం చేశారు. జిల్లాలోని ఏర్గట్ల మండలం తాళ్ల రాంపూర్‌లో గౌడ కులస్తులపై గ్రామస్తులు దాడి చేయడం అమానుషమన్నారు. సంఘం సభ్యులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి నెట్‌బాల్ పోటీలకు ఎంపిక

రెంజల్(బోధన్): రాష్ట్ర స్థాయి నెట్ బాల్ పోటీలకు మండలంలోని తాడ్‌బిలోలి హైస్కూల్‌కు చెందిన ఐదుగురు విద్యార్థులు ఎంపికయ్యారు. నందిపేట్ మండలం తిర్మన్‌పల్లి గ్రామంలో నిర్వహించిన జిల్లా స్థాయి నెట్ బాల్ పోటీల్లో తాడ్‌బిలోలి విద్యార్థులు ప్రతిభను ప్రదర్శించడంతో రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేశారని హెచ్ఎం రాధ, పీఈటీ కుమార్‌లు తెలిపారు. ఈ నెల 21, 22 తేదీల్లో నల్గొండ జిల్లాలో నిర్వహించే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారని పేర్కొన్నారు. బుధవారం రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన అమర్, అజయ్, రాకేష్, నయనశ్రీ, శృతిలను పాఠశాలలో సమక్షంలో అభినందించారు.

విధులకు ఆటంకం కలిగించిన ఒకరి రిమాండ్

బోధన్‌టౌన్(బోధన్): విధులకు ఆటంకం కలిగించిన జునైద్ అహ్మద్ ఖాన్ అనే వ్యక్తిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు పట్టణ సీఐ వెంకట నారాయణ తెలిపారు. బోధన్ మున్సిపాలిటీలో విధులు నిర్వహిస్తున్న అసిస్టెంట్ ఇంజినీర్ శ్రీనివాస్‌తోపాటు ఇతర సిబ్బంది వద్దకు వచ్చి అనవసరంగా మాట్లాడుతూ విధులకు ఆటంకం కలుగజేస్తూ, బెదిరింపులకు దిగిన జునైద్ అహ్మద్ ఖాన్‌ను రిమాండ్‌కు తరలించారు.

పోచారం వర్గంలో చేరిక

వర్ని: మండలంలోని జాకోర సొసైటీ చైర్మన్ దశరథ్, సిద్దాపూర్ మాజీ సర్పంచ్ కలియబాయిలు ఏనుగు రవీందర్ రెడ్డి వర్గం నుంచి పోచారం శ్రీనివాస్ రెడ్డి వర్గంలో బుధవారం చేరారు. తన వర్గంలో చేరిన నాయకులకు డీసీసీబీ మాజీ అధ్యక్షులు పోచారం భాస్కర్ రెడ్డి శాలువా కప్పి సన్మానించి వర్గంలోకి ఆహ్వానించారు. వారితోపాటు చెలక తండా మాజీ సర్పంచ్ సంతోష్, జాకోర సొసైటీ ఉపాధ్యక్షులు గఫర్, వారి అనుచరులు పోచారం శ్రీనివాస్ రెడ్డి వర్గంలో చేరారు.

చదువుతోపాటు క్రీడలు అవసరం



వేల్పూర్: విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు ముఖ్యమని మాజీ మంత్రి బాల్కొండ ఎమ్మెల్యే, వేముల ప్రశాంత్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఆయన వేల్పూర్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి క్రీడలను ప్రారంభించి ఆయన మాట్లాడారు. విద్యార్థుల మార్చ్ పాస్ట్‌లో వేల్పూర్ ప్రథమ, పడగల్ ద్వితీయ, పచ్చలనడ్కుడ తృతీయ స్థానాలను పొందాయి. వారికి ఎమ్మెల్యే బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఎంఈవో రేణుక, పాఠశాలల హెచ్ఎంలు పాల్గొన్నారు.

గెలుపు ఓటములను సహజంగా తీసుకోవాలి



పెర్కిట్(ఆర్మూర్): క్రీడల్లో గెలుపు ఓటములు సహజంగా స్వీకరించాలని డీసీపీ బస్వా రెడ్డి అన్నారు. ఆర్మూర్ మండలం చేపూర్ జెడ్పీపాఠశాలలో నిర్వహిస్తున్న గ్రామీణ అంతర పాఠశాలల క్రీడ పోటీలు బుధవారం ముగిశాయి. ఈకార్యక్రమానికి డీసీపీ బస్వారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. అనంతరం విజేతలకు బహుతులు అందజేశారు. ఏసీపీ వెంకటేశ్వర రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షులు మార చంద్రమోహన్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జీవన్,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు చిన్నారెడ్డి, ఎంఈవో రాజ గంగారాం,పాఠశాల హెచ్ఎం చేతనకుమారి తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా విశ్వకర్మ జయంతి



మాక్లూర్‌లో వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో పూజలు చేస్తున్న విశ్వబ్రాహ్మణులు

సాక్షి, నెట్‌వర్క్: ఆర్మూర్, బాల్కొండ, బాన్సువాడ, బోధన్ నియోజకవర్గాల్లోని గ్రామాల్లో విశ్వబ్రాహ్మణ సంఘం, ఆర్మూర్‌లో ఓరియంట్ కాంప్లెక్స్ గౌరవ అధ్యక్షుడు భార్గవ చారి(చిన్న), ఆధ్వర్యంలో బుధవారం విశ్వకర్మ జయంతిని వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం సభ్యులు విశ్వకర్మ చిత్రపటానికి పూలమాలలు వేసి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. అలాగే వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో పూజలు చేశారు.స్థానిక విశ్వకర్మలు పాల్గొన్నారు. మెండోరా మండలంలోని వెల్కటూర్ గ్రామంలో 80 మందికి విశ్వకర్మయోజన పథకం కిట్లను అందజేసినట్లు బీజేపీ పార్టీ మండల అధ్యక్షుడు ముత్యంరెడ్డి తెలిపారు.



వర్నిలో వీరబ్రహ్మేంద్రస్వామి విగ్రహం వద్ద..



ఆర్మూర్ పట్టణంలోని ఓరియంట్ కాంప్లెక్స్‌లో స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో ..



భీమ్‌గల్ శివారులోని గుట్టపై ప్రత్యేక పూజలు చేస్తున్న భక్తులు



డొంకేశ్వర్‌లో..



బోధన్ పట్టణంలో..



వెల్కటూర్‌లో విశ్వకర్మయోజన కిట్లను అందజేస్తున్న బీజేపీ నాయకులు

మహిళలకు వైద్య పరీక్షలు

బోధన్‌టౌన్/బాల్కొండ: బోధన్ రాకాసీపేట్ పీహెచ్‌సీలో 'స్వస్థ్ నారీ– సశక్త్ పరివార్' కార్యక్రమంలో భాగంగా మహిళలకు వైద్యపరీక్షలు నిర్వహించారు. డిప్యూటీ డీఎంహెచ్‌వో సమత హాజరై మాట్లాడారు. కిసాన్‌నగర్ పీహెచ్‌సీలో చిన్నారులకు పీడియాట్రిక్ శివశంకర్ వైద్య పరీక్షలను నిర్వహించారు.

కాంగ్రెస్‌లో చేరిక

బోధన్: ఎడపల్లి మండలం జంలం గ్రామ మాజీ సర్పంచ్ దొడ్డి మల్లికా శ్రీనివాస్ పార్టీ మండల అధ్యక్షుడు పులి శ్రీనివాస్ అధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. బుధవారం నిజామాబాద్‌లోని ఎమ్మెల్యే పొద్దుటూరి సుదర్శన్ రెడ్డి స్వగృహంలో వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

ముమ్మాటికీ విద్రోహ దినమే



ఆర్మూర్‌లో మాట్లాడుతున్న సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ ప్రజాపంథా నాయకులు



బోధన్‌లో మాట్లాడుతున్న సీపీఎం జిల్లా కార్యదర్శి రమేష్‌బాబు



నందిపేట మండలం వెల్మల్‌లో మాట్లాడుతున్న న్యూడెమోక్రసీ నాయకులు

ఆర్మూర్/ఆర్మూర్‌టౌన్/కమ్మర్‌పల్లి/నందిపేట్/రుద్రూర్/బోధన్ : ముమ్మాటికీ తెలంగాణ విద్రోహ దినమే నని సీపీఐ(ఎంఎల్)మాస్‌లైన్ ప్రజాపంథా పార్టీ ఆర్మూర్ డివిజన్ కార్యదర్శి బీ.దేవరాం, టీయూసీఐ జిల్లా అధ్యక్షుడు ముత్తన్న పేర్కొన్నారు. ఆర్మూర్‌లోని కుమార్ నారాయణ భవన్‌లో తెలంగాణ విద్రోహ దినాన్ని సీపీఐ(ఎంఎల్)మాస్‌లైన్ ప్రజాపంథా సబ్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు.ఆర్మూర్‌లోని సీపీఎం పార్టీ కార్యాలయంలో రైతాంగ పోరాట వారోత్సవ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం పార్టీ పట్టణ కార్యదర్శి కుతాడి ఎల్లయ్య మాట్లాడారు. కమ్మర్‌పల్లిలోని పార్టీ కార్యాలయంలో సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ ప్రజాపంథా జిల్లా నాయకుడు సారా సురేష్, నందిపేట మండల కేంద్రంతో పాటు వెల్మల్ గ్రామంలో న్యూడెమోక్రసీ నాయకులు ఎస్ కే అబ్దుల్, సీపీఐ ఎంఎల్ కె. గంగాధర్, రుద్రూర్ మండలం అక్బర్‌నగర్‌లో సీపీఎం ఏరియా కార్యదర్శి నన్నేసాబ్, బోధన్‌లో సీపీఎం జిల్లా కార్యదర్శి రమేష్‌బాబు మాట్లాడుతూ సాయుధ పోరాట చరిత్ర కమ్యూనిస్టులదే అన్నారు. ఆయా పార్టీల నాయకులున్నారు.

ఘనంగా మోదీ జన్మదిన వేడుకలు



వెంచిర్యాల్‌లో వేంకటేశ్వర ఆలయంలో పూజలు చేస్తున్న బీజేపీ నాయకులు



రుద్రూర్ శ్రీలక్ష్మీ గణపతి ఆలయంలో..

సాక్షి, నెట్‌వర్క్: ఆర్మూర్, బాల్కొండ, బోధన్, బాన్సువాడ, నియోజకవర్గాల్లో బీజేపీ నాయకులు బుధవారం ప్రధాని నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈసందర్భంగా పలు ఆలయాల్లో పూజలు చేశారు. రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేశారు. పాఠశాలల్లో విద్యార్థులకు పెన్నులు పరీక్ష అట్టలు, పండ్లను పంపిణీ చేశారు.అన్నదానం చేపట్టారు. కోటగిరి మండల కేంద్రంలో శ్రమదానం చేశారు. రోడ్లపై ఏర్పడ్డ గుంతలను బీజేపీ నాయకులు పూడ్చారు. బోధన్‌లోని 35 వ వార్డులో గల అంగన్ వాడీ కేంద్రానికి బీజేపీ నాయకులు కుర్చీలను అందజేశారు.



మెండోరా మండలం వెల్కటూర్‌లో రక్తదానం చేస్తున్న బీజేపీ నాయకులు



కోస్లీలో పీఎం మోదీ ఆకారంలో విద్యార్థులు

బాబాపూర్‌లో మొక్కలు నాటుతున్న బీజేపీ నాయకులు

బోధన్‌లో 20న వలస సంక్షోభంపై సెమినార్



బోధన్: ప్రవాస భారతీయుల విభాగం ఆధ్వర్యంలో ఈ నెల 20న పట్టణ కేంద్రంలోని తాలూకా రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ భవన్‌లో విదేశీ వలస సంక్షోభం అంతర్జాతీయ చట్టం, వ్యాపార అవకాశాలపై అవగాహన సెమినార్ నిర్వహించనున్నట్లు పట్టణ కేంద్రానికి చెందిన ప్రవాస భారతీయుడు అక్కపల్లి ఉత్తమ్ తెలిపారు. బుధవారం పట్టణ కేంద్రంలోని స్వగృహంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. సెమినార్‌కు అంతర్జాతీయ న్యాయవాది డాక్టర్ కావేటి శ్రీనివాస్ రానున్నారని వెల్లడించారు. వివిధ దేశాలకు చదువు, ఉద్యోగ, ఉపాధి కోసం వెళ్లిన దేశ పౌరులు అక్కడ అమలు చేస్తున్న చట్టాలు, ఆంక్షలు నేపథ్యంలో ఆందోళనకు గురవుతున్న పరిస్థితులు ఉన్నాయన్నారు. విదేశీ కార్పొరేట్, కాంట్రాక్ట్ చట్టం, కుటుంబం, ఏస్టేట్, ట్రేడ్ మార్క్ చట్టాలపై ముఖ్య వక్త మాట్లాడుతారని, సందేహాలుంటే నివృత్తి చేస్తారని తెలిపారు. ఉదయ్, కొంద్ర వెంకటి, గుమ్ముల అశోక్ రెడ్డి, జగన్ తదితరులు పాల్గొన్నారు.